


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం | 1 జూన్ 2025


# సమన్వయంతో పనిచేద్దాం

- ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి
- అర్హులందరికి పథకాలు అందేలే దృష్టి సారించాలి
- జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా యంత్రాంగం పని చేయాలి
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఆర్వో ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: ఎంపి మాగుంట






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక దక్షిణ బైపాస్ రోడ్ సెంటర్‌లోని జెడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, డిఆర్‌డిఏ విద్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అందుతున్న సేవలపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో 'చట్టసభ సభ్యులు, జడ్పీటిసి, ఎంపిపిలు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణ, జడ్పీ సిఈవో చిరంజీవి, బాపట్ల, నెల్లూరు జిల్లాల డిఆర్వోలు గంగాధర్‌గౌడ్, ఉదయభాస్కర్ పాల్గొన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి, బీఎన్ విజయకుమార్ రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ఆయా శాఖలకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. సాగర్ నీటితో అన్ని నీటి చెరువులను నింపుతున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6 కోట్లు విడుదల చేసిందన్నారు. గుండ్లకమ్మ, రామతీర్థం, వెలిగండ్ల ప్రాజెక్ట్‌ల నుంచి జలజీవన్ పథకం కింద చేపట్టిన పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ పనులను కేంద్ర నోడల్ అధికారులు కూడా గురు, శుక్ర వారాలల్లో పర్యటించి పరిశీలించినట్లు చెప్పారు.

### ఆర్వో ప్లాంట్ల నిర్వహణపై దృష్టి పెట్టాలి: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రక్షిత మంచి నీటి కోసం

మిగతా 3లో



### అభివృద్ధి, సంక్షేమానికి
# ప్రభుత్వం పెద్దపీట

### చిలంకూరులో ఫించన్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి

మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. పేదల సేవలో ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా శనివారం చిలం కూరులో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థికంగా సంక్షేభంలోనికి నెట్టినా సమర్ధ వంతమైన నాయకత్వంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్‌డిఏ కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్‌నాయక్, ఎంపిడివో జగదీశ్వర రావు, తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



3 లో...

## గ్రామీణ విద్యోన్నతికి ప్రభుత్వం ఆసరా

16 పనులకు గాను రూ.1,13,85,000లు మంజూరు

మౌలిక వసతులకు భారీగా నిధులు కేటాయింపు

పాఠశాలల్లో ప్రహరీ, మరుగుదొడ్లు, భవనాల మరమ్మతులు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ

# మెరుగైన వైద్యసేవలు అందించాలి

### చింతల పిహెచ్‌సిని పరిశీలించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళుతూ చింతల పిహెచ్‌సిని మంత్రి సత్యకుమార్ యాదవ్, డిఎం హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. వైద్యసేవలపై ఏమైనా ఇబ్బందులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కరించవచ్చునని మంత్రి అన్నారు. ఫార్మసీ స్టాక్ గదిలో ఔషధ వివరాలు పరిశీలించిన మంత్రి ప్రభుత్వం ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తున్నదని, కాబట్టి ఎక్కడైనా సమన్వయ లోపం వల్ల మందులు సరైన సమయానికి పేషెంట్లకు అందుతున్నాయా లేవా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఔషధం రోగులకు

మిగతా 3లో



8 లో...

### వైభవంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



# పిడిసిసి బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకొస్తా

### చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య

### అభినందించిన బ్యాంకు అధికారులు, సిబ్బంది

ఒంగోలు టౌన్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పిడిసిసిబి) పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పేర్కొన్నారు. స్థానిక పిడిసిసి బ్యాంకు ఆవరణలో శనివారం జిల్లా సహకార అధికారి ఇందిరాదేవి నుంచి ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా సహకార అధికారి ఇందిరాదేవి, పిడిసిసి బ్యాంకు సిఇఒ కుంభా రాఘవయ్య ఘనంగా సత్కరించి

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషిదాయకమని అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణం 24వ వార్డు ఇమ్మడిశెట్టివారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అర్హులకు ఎమ్మెల్యే పింఛన్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు టెన్షన్ పంపిణీ కార్యక్రమం లో కూటమి నాయకులు అధికారులతో కలిసి అత్తయ్య ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 1వ తారీకు ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా మే 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని నరేంద్ర వర్మ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడం సంతోషదాయకమని అన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుట్టుబోయిన రమేష్, అదికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు జిల్లా పరిషత్ స్కూల్ చదువుకున్న 1994–1995 సంవత్సర పూర్వ విద్యార్థులు అందరూ కొల్లూరు జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణ యందు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులను పిలిచి సత్కరించుకున్నారు ఎవరెవరు ఏం చేస్తున్నారో పరిచయ కార్యక్రమం మొదలుపెట్టి, ఆ తర్వాత ఉపాధ్యాయులను సత్కరించుకొని పాత గుర్తులను నెమరు వేసుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత అందరూ కలిసి పాత గుర్తులు నెమరు వేసుకున్నారు, తమ కింద చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవటం చూసి ఉపాధ్యాయులు చాలా గర్వంగా వారిని అభినందించారు. ఇలాంటి వేడుకలు పూర్వ విద్యార్థులందరూ ఘనంగా జరుపుకోవాలని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలిపారు.

## మహా సాధ్వి అహల్యాబాయి హెూల్కర్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అహల్య బాయి హెూల్కర్ జయంతి కార్యక్రమం అద్దేపల్లిలో శనివారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు మండల మహిళా ప్రముఖ్ బూర్లె అరుణకుమారి మాట్లాడుతూ మహాసాధ్వి అహల్యాబాయ్ హెూల్కర్ అని, ఆమె చిన్న వయసులోనే యుద్ధంలో భర్త చనిపోతే సతీసహగమనమనే దురాచారాన్ని పక్కనపెట్టి మామగారి ఆజ్ఞతో రాజ్యాన్ని పరిపాలించి మహాసాధ్విగా నిలిచిందన్నారు. మహమ్మదీయుల దాడులలో ధ్వంసం అయిన అనేక దేవాలయాలను నిర్మించిందని, కాశి, ద్వారక, మధుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్ వంటి దేవాలయాలను పునర్ నిర్మించారన్నారు. అనేక అన్నదాన సత్రవలను నిర్మించి ప్రజాసేవకు అంకితమైన మహాసాధ్వి అహల్యాబాయ్ హెూల్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, పసుపులేటి సుభాషిని, శ్రీలక్ష్మి, పద్మావతి, కృష్ణకుమారి, వేల్పూరి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధన ఆరోగ్యానికి రక్ష: కలెక్టర్ జె.వెంకటమురళి






సూర్యా ప్రతినిధి బాపట్ల: యోగ సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అందరూ యోగ సాధన చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం, యోగాంధ్ర క్యాంపెయిన్లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా యోగ గురువు పతాంజలి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశం గర్వించదగినటువంటి ప్రక్రియ యోగా అని మన పూర్వీకులు, మహర్షులు వేల సంవత్సరాల క్రితం యోగాను అభివృద్ధి చేసి ఒక పాశ్యాంశంగా ఒక పరంపర కొనసాగే విధంగా ప్రపంచానికి అందించారని అన్నారు. యోగ అనే ప్రక్రియను సంకల్పించుకొని తమ జీవితంలో దైనందిన భాగంగా చేసుకోవాలని జీవితకాలం యోగాను అనుసరిస్తూ, చేస్తూ వారి జీవితాన్ని ఆరోగ్య పరంగా తీర్చిదిద్దు కోవడానికి పనికివచ్చే సాధన అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిల్ అధికారి పి గ్లోరియా, ఇతర అధికారులు, యోగా గురువులు , విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో కలెక్టర్




సూర్య ప్రతినిధి బాపట్ల: మే 31 తరీకును ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర క్యాంపెన్లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రాముఖ్యతపై వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. ఆస్తమా, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని, అందుకు పొగాకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా ధూమపానం సేవించినా, ఆ వాసనను పీల్చినా ప్రోగ తాగే వారి లెక్కలోకి వస్తారని అన్నారు. పాన్, గుట్కా మొదలగు వాటిని సేవించిన కూడా క్యాన్సర్ కు గురవుతారని వారు అన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడకుండా వాటికి దూరంగా ఉండాలని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ర్యాలీ నిర్వహించి ప్రజలతో జీవితాన్ని ఎంచుకో పొగాకును కాదు అనే అంశం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ, విద్యార్థులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయవిజ్ఞాన శిబిరాలు: సివిల్ జడ్జి వెన్నెల



రేపల్లె, మేజర్‌న్యూస్: న్యాయస్థానానికి ప్రజలకు వారిదిగా పి ఎల్ వీలు పనిచేస్తూ గ్రామాల్లో న్యాయ విజ్ఞాన శిబిరాలు మరిన్ని ఏర్పాటుచేసి ప్రజలలో ఉచిత న్యాయ విజ్ఞానం పట్ల అవగాహన కల్పించాలని రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల అన్నారు. శనివారం రేపల్లె న్యాయస్థానం హాలు నందు రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లకు ప్యానల్ లీగల్ న్యాయవాదులకు జాతీయ లోక్ అదాలత్ ఉచిత న్యాయ విజ్ఞాన శిబిరాలు నిర్వ హణ వాటి వలన ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి జడ్జి అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల అధ్యక్షత వహించారు గ్రామాల్లో ఉచిత న్యాయ విజ్ఞానం ఎలా పొందాలి ఇందుకు సంబంధించి గ్రామాలలో పంచాయతీ కార్యాల యాల వద్ద పి ఎల్ వి ల పేర్లు వారి మొబైల్ నెంబర్లతో సమాచార కేంద్రం వద్ద ప్రతి గ్రామంలో ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవా లని తగు సూచనలు చేశారు న్యాయ విజ్ఞానం పట్ల ఏమైనా సందేహాలు ఉంటే కోర్టు అధికారిని అడిగి సమాచారం తెలుసుకోవచ్చు ను అన్నారు జూలై ఐదో తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ గురించి కక్షిదారులకు తెలియజేసి అవగాహన కల్పించాలని ఇందుకు ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద లేదా సచివాలయాల వద్ద ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పారా లీగల్ వాలంటీర్లకు జడ్జి సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి దేవి సాయి శ్రావణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గీతా భార్గవి ప్యానల్ అడ్వకేట్లు కే శ్రీవాణి, జి కుమార్ బాబు, పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, ఆలా మోషే, ఎం నాగమల్లేశ్వర రావు, సయ్యద్ తాహిర్ అహ్మద్ లు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు అందిచటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం మోపర్రు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లను మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు. శనివారం మోపర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆనంద బాబు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలోనూ జరగని విధంగా ఈ ప్రభుత్వంలో పెన్షన్‌ల పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందటం కోసమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మోపర్రు దళితవాడలో



ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, జనసేన వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వూసా రాజేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి ఎంపిడిఓగా ప్రభాకరశర్మ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఎంపిడిఓగా ఓరుగంటి ప్రభాకర శర్మ నియమితులయ్యారు పి.సి.పల్లి ఎంపిడిఓగా పనిచేస్తున్న ప్రభాకర్ శర్మను కనిగిరి ఎంపిడిఓగా బదిలీ చేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ప్రస్తుతం ఇక్కడ ఎంపిడిఓగా పనిచేస్తున్న ఎన్.వి.ఎల్ హనుమంతరావును పిసి పల్లి ఎంపిడిఓగా బదిలీ చేశారు.

## సిపిఐ గిద్దలూరు నియోజకవర్గం నూతన కార్యవర్గం ఎంపిక



బేస్తవారిపేట, మేజర్ న్యూస్: సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని రాచర్లలో జరిగిన సీపీఐ 6వ మహాసభలో ఎంపిక చేసినట్లు పార్టీ సీనియర్ నాయకులు ఢాకాల పుల్లయ్య తెలిపారు. నియోజకవర్గ కార్యదర్శిగా కేవీ రమణ, సహాయ కార్యదర్శిగా ఊరుమార్పు జోసెఫ్‌లు, 23 మంది సమితి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన చెప్పారు.

# గ్రామీణ విద్యోన్నతికి ప్రభుత్వం ఆసరా

**16 పనులకు గాను రూ.1,13,85,000 - మౌలిక వసతులకు భారీగా నిధులు కేటాయింపు**

**పాఠశాలల్లో ప్రహరీ, మరుగుదొడ్లు, భవనాల మరమ్మతులు - పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధ**

పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ విద్య ఉన్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. పర్చూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో కూటమి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. దీనిలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయి. సర్వ శిక్ష అభియాన్ పథకం కింద నియోజకవర్గానికి రూ.1,13,85,000 నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. పాఠశాలల అభ్యున్నతి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించనుంది. పాఠశాలల రక్షణకు ప్రహరీ గోడల నిర్మాణం, విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, పలు పాఠశాలల్లో భవనాల మరమ్మతులకు ఈ నిధులు కేటాయించారు.





**మౌలిక వసతుల కల్పన ఇలా...**

పర్చూరు నియోజకవర్గంలో పాఠశాలల అభ్యున్నతి, విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి చేస్తున్నారు. పాఠశాలలో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులైన 16 పనులకు ఈ నిధులు కేటాయించారు. ప్రధానంగా నియోజకవర్గంలో స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి రూ. 56,25,000 వేలు మంజూరయ్యాయి. వాటిలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పర్చూరు కు రూ.9,37,500 , దగ్గుబాడు ఉర్దూ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ రూ.9,37,500, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్నెపూడి రూ.9,37,500, కొడవలవారిపాలెం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌కు రూ.9,37,500 , వీరన్నపాలెం మండల పరిషత్ రూ.9,37,500, పర్చూరు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ రూ.9,37,500 నిధులు విడుదలయ్యాయి. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.26,60,000 విడుదలయ్యాయి. వీటిలో తిమితపాడు మండల పరిషత్ బాయ్స్ మరుగుదొడ్లకు రూ.3,80,000, దగ్గుబాడు ఏబీనగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ బాయ్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పర్చూరు బాయ్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, దగ్గుబాడు ఏబీనగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, గర్నపూడి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, అడుసు మల్లి అంజయ్య మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, బోడవాడ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గర్ల్స్ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3,80,000, నిధులు మంజూరయ్యాయి. పాఠశాలల మరమ్మత్తులకు రూ.18,00,000 ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో దగ్గుబాడు ఏబీనగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరమత్తులకు రూ .6,00,000, దగ్గుబాడు ఉర్దూ మండల పరిషత్ ప్రైమ్ హైస్కూల్ మరమ్మతులకు రూ .6,00,000, పర్చూరు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరమత్తులకు రూ.6,00,000లు మంజూరయ్యాయి. అలాగే మోటుపల్లి స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ. 13 లక్షలు ప్రభుత్వం విడుదల చేసింది. నిధులు విడుదల పట్లమేధావులు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి** అందజేయాలన్నారు. మంత్రి తనిఖీ సమయంలో ఆస్పత్రిలో డాక్టర్ యగ్నిక్, డాక్టర్ ప్రశాంతి సిబ్బంది హర్షం వ్యక్తం చేసిన మంత్రి. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్లు అందుబాటులో ఉండి సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు. అనంతరం వైద్యుల, సిబ్బంది హాజరు పట్టిక, బయోమెట్రిక్ అటెండన్స్‌ను మంత్రి పరిశీలించారు. పేషెంట్లు ఇబ్బంది పడకుండా వైద్యులు డ్యూటీ సమయంలో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని, వారానికొకసారి కలెక్టర్ కంప్లైంట్ బాక్స్‌లో అందిన ఫిర్యాదులపై చర్య తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఆసుపత్రిని ప్రతిరోజు శుభ్రం చేయాలి అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలన్నీ పిచ్చి మొక్కలతో నిండి విష సర్పాలు తిరిగే అవకాశం ఉందని, ఆసుపత్రి ప్రాంగణం శుభ్రంగా ఉంచాలని, డాక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గిరిజనులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. గిరిజనులు మంత్రిగా దృష్టికి గిరిజన సమస్యలు తీసుకెళ్లారు. అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని అడవిలో ఉన్న మాకు అనేక సమస్యలు ఎదురవుతుంటాయని, కనీసం ఫోన్ సౌకర్యం కూడా లేదని, మా గూడెంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని, ఆ గూడెం గిరిజన మహిళలు మంత్రిగా దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి స్పందించారు. ఈ తనిఖీలో నల్లగుంట్ల వైద్యులు, శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పిడిసిసి బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకొస్తా

**మొదటి పేజీ తరువాయి** పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నామినేటెడ్ పదవిని కేటాయించారని, వారి ఆశయాలు, ఆశలకు అనుగుణంగా బ్యాంకును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు నిర్ణయం మేరకు శనివారం బాధ్యతలు చేపట్టామన్నారు. బ్యాంకులోని అందరికి సహకరిస్తానని, ప్రతి ఒక్కరి ఆలోచనలు, తీసుకుంటానన్నారు. నెల రోజులలో బ్యాంకు వ్యవస్థ స్వరూపాన్ని తెలుసుకుని అందుకు అనుగుణంగా బ్యాంకు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, బ్యాంకు అధికారులతో కలసి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఉమ్మడి ప్రకాశం ఎమ్మెల్యేలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో పిడిసిసి బ్యాంకును ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. డాక్టర్ కె.సీతారామయ్య ఏఎంసి మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పిడిసిసి బ్యాంకు డిజిఎం ప్రకాశ్, ఏజిఎంలు, బ్యాంకు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ప్రసన్నరాజు, పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**పాస్‌పోర్టు పోయినది**

కొమ్మతోటి ప్రసాద్ తండ్రి నాగేశ్వరరావుకు సంబంధించిన పాస్‌పోర్ట్ గత సంవత్సరం 10.6.2024 తేదీన హైదరాబాద్ నుండి బస్సులో ఒంగోలు ప్రయాణించే సమయంలో మార్గమధ్యలో పోయింది. పాస్‌పోర్టు నెంబర్ H.Y.D.A 05884896 నంబర్ గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల క్రింది తెలపబడిన చిరునామాకు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

**మా చిరునామా**
**కొమ్మతోటి ప్రసాద్ s/o నాగేశ్వరరావు,**
**46-128-775-3 విరాట్‌నగర్,**
**ఒంగోలు, ప్రకాశం (జిల్లా), ఆంధ్రప్రదేశ్.**
**ఫోన్ నెంబర్: 9100455499.**

# సమన్వయంతో పనిచేద్దాం

**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పని చేసిలా పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే వచ్చే రెండేళ్లలో 100 ఆర్వో ప్లాంట్లు వచ్చేలా తాను చూస్తానన్నారు. రక్షిత మంచి నీటిని సరఫరా చేసి పైపు లైన్ల మరమ్మతులు, కొత్త వాటికి ఎంపి ల్యాడ్స్ నుంచి ఒక కోటి ఇస్తానన్నారు. ఇప్పటికే సచివాలయాలకు తాను ఇచ్చిన 15 ట్యాంకర్లను స్వాధీనం చేసుకుని వినియోగించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేసే గడువును ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 2028 వరకు పెంచినందున ఈ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. రైతుల వద్ద పొగాకు నిల్వలు భారీగా ఉన్నందున మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. కొత్త జడ్పీ సమావేశ మందిరం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు.











**పెన్షన్లు అందేలా చూడాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు తోడు సాగర్ నీటిని పంపిణీ చేసి పైపు లైన్లు దెబ్బతిన్నందున కొత్త పైపు లైన్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌లు అందేలా చూడాలన్నారు. హెచ్‌ఎం పాడు మండలంలో తక్కువ వర్షపాతం నమోదైనా కరువు మండలంగా ప్రకటించలేదని, కరువు మండలంగా ప్రకటించేందుకు పునఃపరిశీలన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు ఆయన చెప్పారు.

**సిపిడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణపై మరింత దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే బీఎన్**

ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సిపిడబ్ల్యుఎస్ పథకాల నిర్వహణపై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు చెప్పారు. రామతీర్ధం, గుండ్లకమ్మ కాలువలు బాగు చేయించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. జూన్ నెలాఖరుకు పూర్తి చేయక పోతే నిజమైన లబ్దిదారులకు ప్రయోజనం ఉండదన్నారు.

**అడిగిన వారందరికి ఉపాధి పని కల్పించాలి: ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి**

దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి, అడిగిన వారందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పని కల్పించాలని అన్నారు. తన నియోజకవర్గంలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**బొప్పాయి రైతులకు పరిహారం అందజేయాలి: ఎమ్మెల్యే తాటిపర్తి**

యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని గురిజేపల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు బొప్పాయి పంటను నష్ట పరిచారని, బాధిత రైతుకు పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు. నియోజకవర్గ కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను అడిగారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజి జాబితాలో 320 మంది పేర్లు లేవని, పరిశీలించి వాటిని చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన చెప్పారు.

**యోగాంధ్రలో భాగస్వాములు కావాలి: జెసి గోపాలకృష్ణ**

జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా హక్కు చట్టం అమలు, అర్హతలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజి జాబితాలో పేర్లు లేని వారి అర్హతను పరిశీలించేందుకు గ్రామసభలు పెట్టామన్నారు. అర్హులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రస్తుతం నిర్వహిస్తున్న యోగాంధ్రలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. కరోనా కేసులు పెరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. ముందుగా పహల్గాం ఉగ్ర దాడిలో అమరులైన వారికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

# శ్రీరంగం మల్టీ స్పెషాలిటీలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం






పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం కేంద్రంలోని కర్నూల్ రోడ్ గల శ్రీరంగ మల్టీస్పెషల్టి ఆసుపత్రి ఒకటవ భవనంలో అత్యధిక పరికరాల తోటి దోర్నాల మండలం పరిసర ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా లాప్రోస్కోపి ఆపరేషన్ థియేటర్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కాశి రావు ఆసుపత్రి అందించనున్న వైద్య సేవలు గురించి మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసులు, జిల్లా డియంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సూరిబాబు, కూటమి నాయకులు, తెలుగుదేశం రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన కేతి వెంకట మురళి, తెలుగుదేశం సీనియర్ లాయర్ కాశయ్య, ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, అమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్.కె.మం జూరు, పొందుగుల రామిరెడ్డి, తంగిరాల చెన్నారెడ్డి, రావుకింది నరసింహారావు, దేసు నాగేంద్రబాబు, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, కటికల దానం, కటికల శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపుల్లో ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయితీ నందు గల శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపుల మహోత్సవ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పోలేరమ్మ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.



అమ్మవారి పూజా కార్యక్రమానికి ఎంఎం కొండయ్య హాజరై భక్తుల నడుమ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట కూటమి నాయకులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలసిన బిజెపి నాయకులు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ని శ్రీశైలం వెళ్లే కార్యక్రమంలో భాగంగా హనుమాన్ జంక్షన్‌లో పెద్దారవీడు బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, బిజెపి నాయకులతో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి దృష్టికి పెద్దారవీడు మండలంలో రెండు ప్రభుత్వ వైద్యాశాలలు ఉంటే సరియైన వసతులు లేక మండల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. హాస్పటల్‌లోని వసతుల గురించి మంత్రికి వివరించారు. మంత్రి హాస్పటల్‌లో వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## శిథిలావస్థలో ఆర్వో ప్లాంట్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఫ్లోరైడ్ పశ్చిమ ప్రకాశం కనిగిరిలో అత్యధికంగా ఉంటుండటంతో అప్పటి మాజీ పార్లమెంటు సభ్యులు వైవి సుబ్బారెడ్డి 2014లో వెలిగండ్ల మండలానికి ఆరో ప్లాంట్లు ఏర్పాటు చేశారని అవి ప్రస్తుతం పనిచేయడం లేదని వాటిని మూలకు పడవేశారని ఆ ప్లాంట్లను రిపేర్ చేయించి ఉంచితే ప్రజలు ఫ్లోరైడ్ నుండి విముక్తి పొంది మంచినీరును తాగేందుకు అవకాశం లభిస్తుందని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శనివారం ఒంగోలులో జరిగిన జడ్పీ సమావేశంలో విన్నవించారు. ప్రజలు కనిగిరి ప్రాంతంలో కిడ్నీ సమస్యలు అధికంగా ఉన్నందున ఈ సమస్యపై దృష్టి సారించి ఆర్వో ప్లాంట్లను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఎంపి మాగుంట



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం పేదల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ పెన్షన్ పంపిణీ పూర్తి చేయడమే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని ఈ ఒకటో తేదీ సెలవు దినాలు వచ్చినప్పటికీ ఒక రోజే ముందే పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేయని లక్ష్యం ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. శీను అయితే పెన్షన్ దారులతో మాట్లాడుతూ మీకు ప్రతి నెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేసేటప్పుడు సచివాలయ సిబ్బంది ఇబ్బంది కలిగిస్తున్నారా లేదా నగదు కావాలని అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. అటువంటి ఏమి లేవు సార్ పెన్షన్ల ఒకటవ తేదీ మాకు అందరికీ ఇస్తున్నారు అని పెన్షన్ దారులు ఎంపీ మాగుంటకు తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, గ్రామ టిడిపి నాయకులు డి.సుబ్బారెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం: గొట్టిపాటి లక్ష్మి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సామాజిక పెన్షన్‌లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దేనని ఆయన స్ఫూర్తితో చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరులో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు గొట్టిపాటి లక్ష్మీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని డాక్టర్ లక్ష్మి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం ముండ్లమూరు గ్రామంలో లబ్ధిదారులకు సామజిక పింఛన్లు పంపిణీ చేశారు. పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నమన్నారు. తల్లికి వందనం త్వరలోనే అందజేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని, మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణం అమలుపరుస్థా మనిడాక్టర్ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణపై ప్రణాళిక దిశగా పనిచేయాలి: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: విపత్తు నిర్వహణపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలి, ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిందన్నారు. పంట కాల్వలు, చప్టాలు, చెక్ డ్యాములు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. కాల్వలు, చెరువు కట్టలు బలహీనంగా ఉన్న వాటిని గుర్తించి బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికంగా వర్షాలు కురిస్తే పట్టణ ప్రాంతాలలోని మురికి కాల్వలోని మురుగు రహదారులపై పొర్లిపారే అవకాశం ఉన్నందున ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకకుండా ముందుగానే నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తదుపరి ఆర్డీవోలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో గ్రామ స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీలను అధికారులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బాపట్ల జిల్లాలో ఆరు మండలాలలో 31 గ్రామాలు తీర ప్రాంతంలో ఉన్నాయన్నారు. 83 ఆవాస ప్రాంతాలలో ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. ఈ సమావేశంలో బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ తల్లి ప్రతిష్ఠ పూజల్లో వెంగయ్య, నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గుంతచెన్నంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శనివారం పోలేరమ్మ తల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేదపండితులు



ప్రసాదుశర్మ అధ్వర్యంలో వివిధ రకాల హెూమపూజలు నిర్వహించి అనంతరం నిర్ణీత శుభముహూర్తమున పోలేరమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణం రాజు, రొంపెర్ల నాగేంద్ర, తోట శ్రీరాములు, కె.వెంకటకొండయ్య,కోటగిరి వెంకటేశ్వర్లు, కొత్తబాబు, కోటగిరి శ్రీనివాసులు, కె.ప్రసాద్, భూషణం, పలువురు స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణలో గొట్టిపాటి లక్ష్మి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పడమటి వీరాయపాలెం గ్రామంలో శనివారం మండల పరిషత్ ప్రజా ప్రాథమికోన్నతపాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేసిన పచ్చా పూర్ణచంద్రరావు సన్మాన సభలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.





# శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట, మారిటైంబోర్డ్ చైర్మన్ సత్య**

**దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి, మాజీ మంత్రి సురేష్**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన జరుగుమల్లిలో గ్రామస్తులు సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేడుకల కార్యక్రమం శని వారం అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ వేడుకలు ఈనెల 29వ తేదీ నుంచి ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు, హెూమాలు దంపతులచే చేపట్టారు. అయితే శనివారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. ఈ ఆంజ నేయస్వామి విగ్రహంకు ప్రతిష్టకు పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆంజనేయ స్వామి ఆలయంలో చేరుకొని హెూమాలు చేపట్టారు. ఈ వేడుకలకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు, కొండేపి నియోజకవర్గం వైసీపీ మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, గ్రామ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి, డి.శివారెడ్డి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వేడుకల్లో పాల్గొన్నారు.





## శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపులలో ఎమ్మెల్యే



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయితీ నందు గల శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపుల మహెూత్సవ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శ్రీపోలేరమ్మ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. అమ్మవారి పూజా కార్యక్రమానికి ఎం ఎం కొండయ్య హాజరై భక్తుల నడుమ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట కూటమి నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా విజయలక్ష్మి చేసిన సేవలు అభినందనీయం




పొదిలి, మేజర్ న్యూస్: ఎంపీడీవోగా ఈదరవిజయలక్ష్మి చేసిన సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో ఈదరవిజయలక్ష్మి పదవీవిరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు పాల్గొని ఎంపీడీవోగా విజయలక్ష్మి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఈ ఓ డి శోభన్ బాబు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్‌లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది మంగళవారం జరుగు జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నారెడ్డి సురేష్ రెడ్డి పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కిసాన్ మోర్చా మండల కమిటీలు, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం స్థానిక రైతు సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్నయ్య, పట్టణ కన్వీనర్ గోళ్ళ సతీష్ కుమార్, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



మార్టూరు, మేజర్ న్యూస్:అంతర్జాతీయ యోగా దినోత్సవం సంద ర్భంగా బాపట్లజిల్లా ఆయుష్ శాఖ వారిచే ఎంపీడీవో ఆఫీస్ మార్టూరులో యోగా గురూజీ ఏ.సీతారామాంజ నేయులు, యోగా టీచర్స్ రాజేష్ మౌనికచే యోగా క్లాసులు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.అంజమ్మ, అసిస్టెంట్స్ తనూజ, ఖాజాబి పాల్గొన్నారు. 70 మందికి యోగా క్లాస్ నిర్వహించారు.

# ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కనిగిరి మండలంలోని చీర్లదిన్నె పంచాయితీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మమేకమై, వారి జీవన పరిస్థితులు, సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పింఛన్ అందుకునే ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందాలన్నదే తన లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపిడిఓ హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జునరెడ్డి, తాళ్ల శ్రీనివాసులు రెడ్డి, అన్నంగి రాఘవ, ఎం.చెంచిరెడ్డి, బాలు ఓబులు రెడ్డి, డీలర్ ఓబుల రెడ్డి, వీర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరి ఉచిత వైద్య సేవ

**214 మందికి కళ్ళజోళ్ళు, ఉచిత మందులు పంపిణీ**

పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో ప్రతి నెల నిరంతరం పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల చెరుకూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న 214 మందికి శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. నోవా గ్రూప్స్, గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశారు. అలాగే ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పెద్ద కాకాని శంకర్ కంటి ఆసుపత్రికి వైద్యులు పాల్గొన్నారు.



## ఘనంగా సూపర్‌స్టార్ కృష్ణ జయంతి



మార్టూరు,మేజర్‌న్యూస్:వెంకయ్య ఆశ్రమంలో సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఒక్కడు యూత్ అన్నదాన కార్యక్రమం చేశారు. మార్టూరు కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డు లోని వెంకయ్య ఆశ్రమంలో సినీ నటుడు సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ (సినీనటుడు దర్శకుడు నిర్మాత రాజకీయ నేత) పుట్టినరోజు సందర్భంగా మార్టూరు మండలం మహేష్‌బాబు ఫ్యాన్స్ ఒక్కడు యూత్ ఎస్కె సుభాని (బ్యాటరీ వర్క్), ఎస్కె నాగూర్ షరీఫ్ (ప్రొప్రైటర్ ఇస్మాయిల్ టీ స్టాల్), జి.మస్తాన్‌వలి (మాజీ బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రటరీ), ఎస్కె ఖాదర్ బాషా (వైసీపీ మార్టూరు మండలం ఉపాధ్యక్షులు), అడక గంగయ్య (వైసీపీ మార్టూరు మండల పట్టణ అధ్యక్షులు), మస్తాన్ (బ్యాటరీ), పఠాన్ అజిత్, కొణదన సుభాని స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎరిక్షన్‌బాబు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ పాలెంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఒకటో తారీఖు ఆదివారం రావడంతో కూటమి ప్రభుత్వం ముందస్తుగానే ఈ నెల 31వ తేదీనే పింఛన్ల పంపిణీ చేపట్టింది అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ ఆలోచనా శీలి పాలనకు నిదర్శనం అని అన్నారు. అలాగే, దేశంలోనే అత్యధికంగా పింఛన్లు పెంచి ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుండి పనిచేస్తోందని, సామాన్యులకు నిజమైన భరోసా ఇస్తోందని పేర్కొన్నారు. "ఇదే నిజమైన ప్రజా సంక్షేమం," అంటూ ఆయన కూటమి పాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచా యతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎం.నాసర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్ రెడ్డి, లాయర్ కాశయ్య, ఎస్‌కే మాబు, ఎస్‌కె ముంజూర్, దేవయ్య, తంగిరాల చెన్నారెడ్డి, డిపి యేసయ్య, జెడ్డా లక్ష్మయ్య, బోళ్ల బాలకృష్ణారెడ్డి, పొందుగుల రాంరెడ్డి, దర్శనం ఏసేబు, దర్శనం బద్రి, దర్శనం ఆశీర్వాదం, దర్శనం సుధీర్, జెడ్డా శేఖర్, దర్శనం సన్నీ, దర్శనం నాగార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. పింఛన్ అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలితంగా సామాన్య ప్రజలు ఆదరణ పొందుతున్నారని అన్నారు. 'ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూస్తే మన సంకల్పం సఫలమైనట్లు తెలుస్తోంది' అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయస్వామి ముఖమండపానికి విరాళాలు

అద్దంకి మేజర్ న్యూస్. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం నిత్యాన్నదానం, కళ్యాణమండపం, ముఖమండప నిర్మాణానికి దాతలు విరాళాలు అందించేందుకు ముందుకొచ్చారు. నిత్యాన్నదానానికి వాసవినగర్ లో నివాసముంటున్న ముప్పనేని దశరధరామారావు కుమారులు





శివరాంప్రభూజీ, శివరామకృష్ణలు రూ. 2,55,560లు విరాళం అందించారు. దశరధరామారావు మనుమలు అబిరామ్, అభయ్ రామ్ పుట్టినరోజు నాడు వారి పేరిట అన్నదానం జరిపేవిధంగా విరాళం అందించారు. రాతి ముఖమండపం నిర్మాణానికి బల్లికురవ మండలం ఎ.కొప్పెరపాడుకు చెందిన కామినేని వెంకట్రావు రాతి ముఖమండపం నిర్మాణానికి రూ. 100,116లు విరాళం అందించారు. ప్రకాశం జిల్లా ముండ్లమూరుకు చెందిన మేదరమెట్ల రామకృష్ణ సౌజన్య దంపతులు తితిదే కళ్యాణ మండపంలో గది నిర్మాణానికి అవసరమైన శీతల యంత్రం, గీజర్, మంచం, పరుపు, కిటికీల ఏర్పాటుకు అవసరమైన నగదు రూ. 1.25 లక్షలు విరాళం అందించారు. వారి తల్లిదండ్రులు మేదరమెట్ల శేషగిరిరావు-దేవకీదేవిల సహకారంతో నగదు విరాళం అందించినట్లు చెప్పారు. దాతలు అందించిన నగదుకు సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు తగు రశీదులు, స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలు అందించారు.

## సమాజానికి విద్యార్థులే దిక్సూచి

**- సబ్ జైలు పర్యవేక్షకులు యు.లింగారెడ్డి**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులను శనివారం గిద్దలూరు సబ్ జైలు పర్యవేక్షకులు యు.లింగారెడ్డి వేసవి శిక్షణ తరగతులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య దశ నుంచే మంచి నడవడిక అలవర్చుకోవడం ద్వారా మెరుగైన జీవితాన్ని కొనసాగించి అనుకున్న లక్ష్యాన్ని సాధించడంతోపాటు సమాజానికి ఏదైనా మంచి చేయాలనే బలమైన ఆలోచనలతో విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎస్.ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి, యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యస్‌డి ఫరూఖ్, ఐటీ ఉద్యోగి పి.రత్నం, శిక్షకులు ఏ.నిత్యసాయి, ఎస్.సాయి కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## యాజలి దేవాలయాలకు కౌలు వేలం పాటలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని యజలి గ్రూప్ దేవస్థానములులోని "4" దేవాలయముల భూములకు వేలంపాటలు నిర్వహించినట్లు గ్రూప్ దేవస్తానముల మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గోపి సమక్షంలో ఈ నెల 29 30 తేదీలలో బహిరంగ వేలం నిర్వహించగా గత సంవత్సరం కౌలు కన్నా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానమునకు - 106000/-లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు - 5100, శ్రీప్రసన్నాంజనాయిస్వామి దేవస్థాన మనకు 1500/- పుట్టలమ్మ అమ్మ వారి దేవస్థానం కు 1000 రూపాయలు వచ్చినట్లు మొత్తంగా 1,13,600 ఆదాయం గత సంవత్సరం కన్నా ఎక్కువగా వచ్చినదని గ్రూప్ దేవస్తానముల మేనేజర్ శ్రీనివాసరావు తెలియజేశారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: సిఐ




కొమరోలు, మేజర్‌న్యూస్: తాటిచెర్ల మోటు మైదుకూరు రాష్ట్ర రహదారిలో ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు చేపట్టామని స్థానిక గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య శనివారం కొమరోలు పోలీస్ స్టేషన్ను ఇన్స్పెక్షన్ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కొమరోలు ఎస్సై జె.నాగరాజుతో కలిసి మాట్లాడుతూ మండల పరిధిలోని రాష్ట్ర రహదారిలో ఇటీవల ప్రమాదాలు ఎక్కువయ్యాయని, గత వారం రోజుల్లోనే తాటిచెర్ల మోటు, అయ్యవారిపల్లె, నిన్న జరిగిన ఎర్రపల్లె ప్రమాదాలను పరిగణలోకి తీసుకొని మూల మలుపులు, గ్రామాల నుండి ప్రధాన రహదారి కలిసే లింకు రోడ్లు అలాగే ప్రమాదాలు ఎక్కువగా జరిగే యాక్సిడెంట్ జోన్ల వద్ద జీబ్రా మార్కులు, స్పీడ్ బ్రేకర్లు ఇలా ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతూనే, ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లైసెన్సుల పరిశీలన తనిఖీలను ఉధృతం చేశామని తెలియజేశారు. మితిమీరిన వేగం, వాహ నాలను దాటుకొని వెళ్లేటప్పుడు గమనిం చక పోవడం, ఓవర్టేక్ చేయటం ఇలా రకరకాల కారణాలవల్ల అన్యాయంగా ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయి కుటుంబ సభ్యులకు కన్నీటిని మిగులుస్తున్నారని, కావున చట్ట ప్రకారము ట్రాఫిక్ నిబంధనల ప్రకారం డ్రైవింగ్ చేసి ప్రాణాలను కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో కలిసి ఉండేలా జాగ్రత్తగా మెలగాలని ప్రజలకు సూచించారు . రాత్రి సమయంలో కొమరోలు ఆంజనేయ దేవాలయ కూడలిలో ట్రావెల్స్ బస్సులతో కలుగుతున్న అంతరాయం కూడా త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలను సలహాలను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది వీరభద్ర, పీరయ్య, శివరాం పాల్గొన్నారు.

## డీలర్ నాగయ్యకి మాల జేఏసీ నాయకులు నివాళి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పేరంగుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన డీలర్ తురిమెళ్ళ నాగయ్య 65 గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకురి శాంతరాజులు ఘనంగా నివాళులర్పించారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పండిటి మోహన్, ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, ఉపాధ్యాయులు ఆలూరి సిల్వకుమార్, దమ్ము మని రాజు, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, కనిగిరి జేఏసీ నాయకులు దమ్ము శ్రీనివాసులు, నారాయణ నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఉపాధి కూలీలకు బిల్లులు తక్షణమే చెల్లించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య డిమాండ్ చేశారు. శనివారం రామగోపాల పురం గ్రామం ఉపాధి కూలీల పని ప్రదేశంలో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. వేసవి పనుల నిమిత్తం దాదాపు 7వారాల నుంచి బిల్లులు రావడంలేదని వారు దృష్టికి తీసుకురావడం జరిగింది. వేసవి కాలంలో పెళ్లిళ్లు, తిరునాళ్లు వగైరా ఖర్చులు పెరిగాయని పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారని వారన్నారు.



## కూటమి ప్రభుత్వంలో ముందస్తు పింఛన్లు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం పంచాయతీలో వేటపాలెం గడియారం స్తంభం దగ్గర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్ దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మేజర్ పంచాయతీలోని హసనాబాద్ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను అధికారులతో కలిసి పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు స్వీకరణ

కంభం, మేజర్‌న్యూస్: 2025-26 విద్యాసంవత్సరానికి 5వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని కంభం గాయత్రి నవోదయ సెంటర్ ప్రిన్సిపాల్ ఒంగోలు అల్లూరయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేదీ జూలై 29 వరకు, ప్రవేశ పరీక్ష డిసెంబర్ 13వ తేదీన కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ 9949434793ను సంప్రదించాలని తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో ముందస్తు పింఛన్





వేటపాలెం, మేజర్‌న్యూస్: పంచాయతీలో వేటపాలెం గడియారం స్తంభం దగ్గర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, 1వ తేదీన ఆదివారం సెలవు కావడం వలన ఒక రోజు ముందుగా 31 వ తారీకునే పెన్షన్ ఇచ్చే ఆలోచన ఎంతో గర్వంగా చెప్పుకునే విషయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని పెన్షన్దారులు తెలియజేస్తున్నారన్నారు. 31వ తేదీనే పెన్షన్ తీసుకుంటున్న అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# యోగాతోనే మానసిక ఆనందం: ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: యోగాతోనే మానసిక ఆనందం సాధ్యమవుతుందని ప్రధానంగా ఉద్యోగులకు శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని శనివారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి తెలియజేశారు. అనంతరం గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా పాల్గొనేలా అవగాహన పరిచి పోటీలు నిర్వహించటం యోగ పట్ల ఆసక్తులను



చేయటం యోగ ప్రాముఖ్యతను యోగా వల్ల పొందే మేలులను వివరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. రేపటినుండి గ్రామ సచివాలయాల పరిధిలో యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన పరిచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. గత ఐదు రోజులుగా యోగాంధ్ర శిక్షణకు శిక్షకులుగా పనిచేసిన సిబ్బందిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య, వెలుగు ఏపీఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్‌వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: ఒకటో తేదీ ఆదివారం కావడంతో ముందస్తుగానే సామాజిక భద్రత పెన్షన్లు పెన్షన్ దారులకు చేరవేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో పంచాయతీ గ్రామ సచివాలయ సిబ్బంది శనివారం పెన్షన్ దారులకు సుమారు 90శాతం పైగానే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో దద్దవాడ, నల్లగుంట్ల, కొమరోలు గ్రామ పంచాయతీ పరిధిలోని పెన్షన్ల పంపిణీ పరిశీలించారు. మండల మంతా ఎక్కడ పెన్షన్ దారులకు ఇబ్బంది కలగకుండా తమ సిబ్బందితో సుమారు 90శాతం పైగానే పెన్షన్లు పంపిణీ చేశామని ఆయన తెలియజేశారు. శనివారం నాటికి ఇంకా గ్రామంలో లేని వాళ్ళు, చేరుకొని వాళ్ళు, అందుబాటులో లేని వారికి ఆదివారం, సోమవారం కూడా మిగిలిన వాళ్లకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## పత్తి పంట పరిశీలన

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నదోర్నాల గ్రామంలో వేసవిలో సాగు చేసిన పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంటలో మెగ్నీషియం లోపం ఉన్నట్లు గమనించడం జరిగింది. ఈ లోప నివారణకు మెగ్నీసియం సల్ఫేట్ 10 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి కౌలు రైతు అర్హతపత్రం పొందాలి

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని 32 రెవెన్యూ గ్రామాలలో కౌలు రైతులకు అర్హత కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం కౌలుదారు చట్టం నిర్ణయించిందని తాసిల్దార్ ఎంవి.కృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు సమావేశం నిర్వహించి కౌలు కార్డులు మంజూరులో నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కార్డులు మంజూరులో నాణ్యత ప్రమాణాలు పాటించి అర్హులైన వారికి మాత్రమే కౌలు కార్డులు ఇవ్వాలని సూచించారు. అనర్హులకు బోగస్ కార్డులు ఇవ్వకుండా చూసుకోవాలని కోరారు. కౌలు కార్డులు 11 నెలలు మాత్రమే విలువ కలిగి ఉంటాయని కౌలు కార్డు వలన కౌలు దారులకు



భూమిపైన ఎలాంటి అధికారాలు రావని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ కౌలు కార్డు ప్రయోజనాలు మరియు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను వివరించారు. అలాగే ప్రతి కౌలు రైతు ఈ పంట నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు.

# పర్యావరణాన్ని రక్షిద్దాం.. ప్రపంచాన్ని కాపాడుదాం

కొమరోలు, మేజర్‌న్యూస్: సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించి వస్త్ర, జూట్ సంచులను వాడి పర్యావరణాన్ని రక్షిద్దాం ప్రపంచాన్ని కాపాడుదామని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా శనివారం కొమరోలులోని గ్రామ ప్రధాన వీధుల వెంట నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంట షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ బ్యాగులు ప్లాస్టిక్ బాటిల్ అమ్మకాన్ని నిలిపి వేయాలని అలాగే వస్త్ర, జూట్ సంచులను వినియోగంలోకి తీసుకువచ్చి పర్యావరణాన్ని కాపాడాలని షాప్ యజమానులకు, షాపులు వద్ద చేరిన వినియోగ దారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పంచాయతీ ఆవరణ వెలుపల ఉన్న షాపుల వద్ద వినియోగదారులతో పర్యావరణాన్ని కాపాడటానికి నా దైనందిన జీవితంలో సాధ్యమైన అన్ని మార్పులు చేపడతానని, నాతో పాటు బంధువులు మిత్రులు ఇతరులను కూడా నిరంతరం ప్రేరేపించడానికి కట్టుబడి



ఉంటానని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో ప్రాముఖ్యంగా కిరాణా ఫ్యాన్సీ షాపుల వద్ద యజమానులతో పాటు, వినియోగదారులకు అవగాహన పరిచయ కార్యక్రమాన్ని ఈనెల 5వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందని సిబ్బంది అందరూ కూడా ప్రజల్లో అవగాహనను వేగవంతం చేసి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఆర్‌సి, సచివాలయ సిబ్బంది, షాపులో యజమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### డిపో మేనేజర్ సయాన బేగం

కనిగిరి, మేజర్‌న్యూస్: యోగాను ఉద్యోగులు క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహద పడుతుందని కనిగిరి ఆర్ టి సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు. స్థానిక ఆర్‌టిసి డిపోలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగ గురువులు స్వర్ణ రమణయ్య యోగాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఉద్యోగులు యోగాను క్రమం తప్పకుండా సాధనచేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం,వత్తిడిని నియంత్రించుకోవడం, షుగర్ రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. యోగా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించడానికి మరియు ప్రశాంతతను సాధించడానికి ఒక మార్గమని ఇది శ్వాస, ధ్యానం, మరియు సున్నితమైన కదలికల ద్వారా మనస్సును శాంతపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని ప్రముఖ యోగ గురువులు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య యోగ ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదవారి ముఖంలో చిరునవ్వు లక్ష్యం

### పెన్షన్లను పంపిణీ చేసిన అడుసుమల్లి ప్రభాకర్



పామూరు, మేజర్‌న్యూస్: సంక్షేమ పథకాలు ప్రజల చేతికే చేరేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో శనివారం మండల పరిధిలోని గ్రామాలలో టిడిపి నేతలు పెన్షన్లను పంపిణీ చేశారు. బొట్లగూడూరు పంచాయతీలో జూన్ నెల పేదల సేవలో కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలను పారదర్శకంగా పంపిణీ చేయడంలో అధికార యంత్రాంగం కృషి ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రగోళ్ల బాల, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కోటపాటి వెంకటేశ్వర్లు, టిడిపి యువనేత కోటపాటి రాజా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర ఐటీ వింగ్ జనరల్ సెక్రటరీగా మాలపాటి బాలిరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ వింగ్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా మార్కాపురంకు చెందిన మాలపాటి బాలిరెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైఎస్ ఆర్సిపి అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం ఐటివింగ్ జాయింట్ సెక్రటరీగా నియమించింది. తన నియమానికి సహకరించిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు జంకే వెంకట రెడ్డి, మాజీ శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఒంగోలు పార్లమెంట్ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, మార్కాపురం జడ్పిటిసి సభ్యులు నారు బాపన్ రెడ్డి, మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి,రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

### – ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: యోగాంధ్ర–2025 మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని జడ్పి సమావేశ మందిరంలో ఆయన యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా తన పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాంధ్ర క్యాంపెయిన్‌లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుని యోగాంధ్ర–2025 మాసోత్సవాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగికి సమాచారశాఖ ఉద్యోగులు ఘన వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సమాచార శాఖలో సుమారు 38 ఏళ్ల పాటు టైపిస్టుగా విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన ఓ.ఇందిరా కుమారికి సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు ఘన వీడ్కోలు పలికారు. మార్కాపురం డివిజన్ కార్యాలయంతో పాటు ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో ఆమె విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.పి.ఆర్.ఓ. వేణుగోపాల్, డి.పి.ఆర్.ఓ. రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ. దుర్గాప్రసాద్, రిటైర్డ్ డి.ఈ.ఐ.ఈ. రమణమూర్తి, రిటైర్డ్ డి.పి.ఆర్.ఓ. నారాయణ, కార్యాలయ సబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో మంత్రి స్వామి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పేదల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సాంఘికశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో శ్రీఅభయఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరయ్యారు. ఆలయంలో పూజలు హెూమాలు కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయాలు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు త్వరలో అందరికీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని భరోసా కల్పించారు. ప్రధానంగా



జూన్ 12వ తేదీ నాటికి అమ్మఒడి కార్యక్రమం ఆగస్టు 15 వృత్తి మహిళలకు బస్సు సౌకర్యం కార్యక్రమం కూడా చేపడుతున్నట్టు మరోసారి గుర్తు



చేశారు. మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబు, గ్రామ టిడిపి నాయకుడు డి.సుబ్బారెడ్డి, డి.శివారెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలి: ఎమ్మెల్యే



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : పిడిఓగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన యార్ల మహాలక్ష్మి సన్మాన సభ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఇఓ తిరుమలశెట్టి రవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.ఎల్.ఎ. బి.ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తొలినాళ్లలో ఎంపిడిఓగా మహిళా ఉద్యోగి మహాలక్ష్మిని నాగు లుప్పలపాడు మండలానికి సిఫారసు చేసిన సమయంలో ఆమె సమర్ధ వంతంగా పనిచేయగలదా అన్న సందేహం ఉండేదని విధుల్లో మహా లక్ష్మి నిబద్ధత, కృషిని చూసి ఆమెపై నమ్మకం పెరిగిందన్నారు. మాజీ జడ్పీ చైర్మర్ ఈదర హరిబాబు మాట్లాడుతూ మహిళా ఉద్యోగి ఎంపిడిఓ మహాలక్ష్మి పురుషులతో సమానంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందన్నారు. గ్రామీణాభివృద్ధిపై మక్కువ ఉండటంతో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేసేవారన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన యార్ల మహాలక్ష్మి మోహన్ కుమార్ దంపతులను ఎంఎల్ఎ బిఎ. విజయ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, మాజీ ఎంఎల్ఎ కసుకుర్తి ఆదెన్న ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.ప్రవీణ్ కుమార్, ఇఓఆర్డి మురళీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, ఒమ్మెవరం సర్పంచిన పాలపర్తి బాలకోటి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీయే పాలనలో ప్రజలంతా ఆనందం

### రామ్‌నగర్‌లో పింఛన్లు పంపిణీ చేసిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 15వ డివిజన్ రాంనగర్ 2, 3 లైన్‌లలో లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీ చేశారు. వారితో మాట్లాడారు. సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారమే అర్హులందరికి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మాగుంట వెంట నగర మేయర్ గంగాడ సుజాత, నగర మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరావు, కార్పొరేటర్ చింతపల్లి గోపి ఉన్నారు.







# వైభవంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

హరిహర క్షేత్రంలో ఘనంగా వేడుకలు

భారీ కేక్‌ను కట్ చేసిన ఆదర్శ దంపతులు

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు

శిద్దా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ .గిరి బాబు, కాట్రగడ్డ రమణయ్య ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. క్షేత్రంలో కొలువైయున్న సర్వదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భారీ కేకును శిద్దా దంపతులు కట్ చేశారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ తామర పూలదండను ధరించారు. జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భారీ కేకును శిద్దా దంపతులు, శిద్దా సుధీర్ కట్ చేశారు అనంతరం జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ



గజమాల శిద్దా దంపతులకు అందించారు. ఎ. గిరిబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలకి చేపట్టారు.

మండలంలోని పాటిమీదపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ మహిళలకు మందులు కొనుగోలు కొనుగోలు నిమిత్తం నగదు సాయాన్ని అందజేశారు, నిరుపేద మహిళలకు గృహ నిర్మాణ కోసం సిమెంట్ బస్తాలు అందజేశారు. అనంతరం వృద్ధ బ్రాహ్మణ దంపతులను గౌరవిస్తూ వారికి నూతన వస్త్రాలు అందజేసి సత్కార్యం నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులకు వివాహ వార్షికో త్సవ శుభాకాంక్షలు తెలిపిన వారిలో శిద్దా పాండు రంగరావు, శిద్దా హనుమంతరావు, సూర్యప్రకాష్‌రావు, ఒంగోలు, చీమకుర్తి, దర్శి, పొదిలి, మార్కాపురానికి చెందిన పలువురు పారిశ్రామిత్తలు వ్యాపార వాణిజ్య వేత్తలు జిల్లాఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రానైట్ వ్యాపారాలకు చెందిన పెద్దలు, ఒంగోలుకు చెందిన కన్స్ట్రక్షన్ బిజినెస్‌కి చెందిన గుప్తాస్ వీరబాబు, సివిల్ ఇంజనీర్ సత్య నారాయణ, గోల్డ్‌మర్చంట్‌వర్తకులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు శిద్దా రాఘవరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, అభిమానులు పాల్గొన్నారు.

# పంట కాలువలకు మరమ్మతులు: డిసి ఛైర్మన్ సుబ్బారావు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: గత ప్రభుత్వ కాలంలో సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టక రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి కాలువల మరమ్మతు పనులను ప్రారంభించడం జరుగుతున్నదని వేమూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ దండే వెంకట సుబ్బారావు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని చావలి గ్రామంలో సాగునీటి కాలువ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎనిమిది సంఘాల పరిధిలో పూడిగ తీతతో పాటు తూటి కాడ తొలగింపు చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక గ్రాంటును సాగునీటి కాలువల మరమ్మతులకు ఏర్పాటు చేశారన్నారు. తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతాంగం సమస్యల పరిష్కారంపై ఎంతటి చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. నీటిపారుదల శాఖ ఏఈ రవిబాబు మాట్లాడుతూ వేమూరు-1,వేమూరు-2 పెనుమర్రు,పెరవలి సంఘాల పరిధిలోని 11 పనులకు గాను రూ 46 లక్షలు కేటాయింపు జరిగిందన్నారు. వేమూరు వన్ పరిధిలో మెయిన్ కెనాల్, వేమూరు టు పరిధిలో వేమూరు వన్ వేమూరు టు బ్రాంచ్ లు బలిజేపల్లి,చావలి అద్దేపల్లి బ్రాంచీల పరిధిలో అలాగే పెనుమర్రు సంఘం ద్వారా చావలి,బలిజేపల్లి, పెరవలి సంఘం పరిధిలో పెరవలి ఓల్డ్ కొల్లిపర బ్రాంచి పెరవలి న్యూ బ్రాంచ్ ల పరిధిలో పనులు ప్రారంభించామన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ ద్వారా కొల్లిపర ఛానల్ కింద కొల్లిపర నుండి చక్రాయపాలెం వరకు ప్రత్యేకంగా రెండు పనులను ప్రారంభించినట్లు డి వి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు తెలుగు రైతు నాయకులు గోపాళం సుబ్బారావు,లంకోజి నాగమల్లేశ్వరరావు, గోపాళం రాం బసవ ప్రసాద్,దాసరి శ్రీనివాసరావు,నీటిపారుదల శాఖ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను వృద్ధులకు టీడీపీ నాయకులు, యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లి చిన్న ,జనసేన పార్టీ నాయకులు గరిగంటి శ్రీనివాసరావు ,నీటి సంఘం ఉపాధ్యక్షులు బీసాబత్తుని నాగఅంజనేయులు,నాయకులు తాండ్ర వెంకటేశ్వరరావు,జిల్లపేగు మరియదాస్ తదితరులు ఇంటింటికి వెళ్లి వృద్ధులకు పంపిణీ చేశారు.





## వైభవంగా రాచూరి పెద్దమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సిఎస్పురం పట్టణంలోని వడియరాజులనగర్ నందు వెలసిన భక్తుల కోర్కెలు తీర్చే మహిమాన్వితమైన రాచూరిపెద్దమ్మతల్లి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా వెంకటేశ్వరస్వామికి జలధి ఉత్సవం పూజలుచేసి నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాచూరి పెద్దమ్మతల్లి మూలవిరాట్ అమ్మవారిని వెండికవచం అలంకరణలో ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఆవరణను విద్యుత్ దీపాలంకరణ పందిర్లు రంగులతో అలంకరించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దేవస్థానం ఆవరణలో సాంఘిక నాటకం ప్రదర్శించగా వేలాదిమంది ప్రజలు తిలకించారు. శనివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:డిఎస్పీ




కనిగిరి, మేజర్న్యూస్: దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. శనివారం విలేఖర్లతో మాట్లాడారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపధ్యంలో అవసరం లేని బంగారాన్ని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంటికి ధృడమైన తాళాలు, గ్రిల్స్ వాడడంతోపాటు ఇంటి ముందు, గేటు దగ్గర సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు అమర్చుకోవాలని చెప్పారు. ఎవరైనా కొత్త వారు ఇంటికి వస్తే వారిని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే ఇంట్లోకి అనుమతించాలన్నారు. పరిచయం లేని వ్యక్తులు అనుమాస్పదంగా సంచరిస్తే వెంటనే 100/112 నంబరుకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. వేడుకలు లేదా షాపింగ్ కోసం వెళున్నప్పుడు ఎక్కువ మొత్తంలో బంగారం ధరించడం మంచిది కాదన్నారు. ఎక్కువ మొత్తంలో బంగారం బస్సుల్లో, ఇతర వాహనాల ప్రయాణం చేసేటప్పుడు మీరు పెట్టిన బంగారు ఒక బ్యాగ్ను తరచుగా గమనించుకుంటూ ఉండాలన్నారు.

## నేటి నుంచి రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేర రేషన్ బియ్యం పంపిణీని జూన్1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా పంపిణీ జరుగుతుందని మండల తహసిల్దారు ఎం శ్రీనివాసరావు శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం చేయటం జరిగిందని తెలిపారు. గతంలో ఎండీయూ వాహనం ఎప్పుడు వస్తుందో వెళుతుందో తెలియని పరిస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదారులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉండేదని,ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం గం 8ల నుంచి మధ్యాహ్నం గం 12 ల వరకు,సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకొన వచ్చని తెలిపారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు,వికలాంగులు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబితాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేయటం జరిగిందని వారికి 1నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్టబిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణంలో రేషన్ పొందవచ్చని తెలిపారు. రేషన్ దుకాణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ యాప్ లో డీలర్ వివరాలు ఫోటోలతో సహా వస్తాయన్నారు. సరుకు ఎంత వచ్చింది. కార్డుదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు,రేషన్ దుకాణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు కోరారు.

## కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



కనిగిరి, మేజర్న్యూస్: పేదలకు పింఛన్లు ద్వారా వారి కుటుంభానికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది కనుక ప్రభుత్వం క్రొత్త పింఛన్లు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గులగొంది కాలనీలో అధికారులతో కలిసి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని, అర్హత కలిగి కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలా మంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం డయాలసిస్ పెన్షన్స్ తీసుకొనే వారికి నిలుపుదళ చేసి అర్హతపై విచారణ చేస్తున్నారని అలా వెంటనే విచారణ పూర్తి చేసి పెన్షన్ రద్దు చేస్తే చాలా శుభ పరిణామం కానీ చాలా పెన్షన్లు ఆపి వాటిపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం పెన్షన్స్ విషయంలో స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షన్స్ దారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, పెన్షన్స్, లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



పిట్టలవానిపాలెం, మేజర్న్యూస్: మండలంలోని గోక రాజు పాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బళ్ళమ్మ తల్లి కొలుపులు సం దర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపుతో ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో కౌన్సిలర్ తేజస్విని, నేతలు



అద్దంకి, మేజర్న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పథకం లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశానుసారం అద్దంకి పట్టణంలో 15వ వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ అంకం తేజస్విని, వార్డు తెదేపా నేతలు చుండూరి మురళీ సుధాకర రావు, అంకం నాగరాజు, కురిచేటి సుబ్బారావు(చిన్ని ), పబ్బిశెట్టి శ్రీనివాసరావు మరియు అద్దంకి పట్టణ బిజెపి అధ్యక్షులు షేక్ కాలేషా బాబు,వార్డు సెక్రటరీ శిరోమణి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంచడం జరిగింది.

## మాగుంట సుబ్బరామన్న సేవలు చిరస్మరణీయం



జరుగుమల్లి, మేజర్న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఉన్న స్వర్గీయ మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహాలకు శనివారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తాగునీరు అందించిన ఘనత మాగుంట సుబ్బరామరెడ్డికి దక్కిందని ఒం గోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, గ్రామ టిడిపి నాయ కులు సుబ్బారెడ్డి, శివారెడ్డి, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం

గిద్దలూరు, మేజర్న్యూస్: కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు,కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో, ప్రకా శం జిల్లా మార్కాపురం టౌన్ లో గల వివేకానంద విద్యాపీఠం హైస్కూల్లో కార్యక్రమం జరుగుతుంది, అందులో భాగంగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, చిగురుపాటి ,కుమార స్వామి , అలాగే ఎస్, సురేష్ రెడ్డి , మరియు కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి,నెల్లూరు డివిజన్ ఆర్టిసి ఛైర్మన్, వచ్చుచున్నారు మరియు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సేగ్గెం శ్రీనివాస్ గారు ,కిసాన్ మోర్చా పదాధికారులు అదేవిధంగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అలాగే కిసాన్ మోర్చా జిల్లా కమిటీ,మండల అధ్యక్షులు, అదేవిధంగా రాష్ట్ర నాయకులు, మన భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్లు ,మండల అధ్యక్షులు అలాగే, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు కో-ఆపరేటర్ బ్యాంక్ డైరెక్టర్లు,కార్యకర్తలు అందరూ , వచ్చి, కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాను రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి వారితోపాటు మండల కన్వీనర్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## సేవా కార్యక్రమాల్లో మలబార్





ఒంగోలు, మేజర్‌న్యూస్: 2025-2026 సంవత్సరంలో సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి రూ.150 కోట్లు మలబార్ గ్రూప్ కేటాయించింది. 'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా, భారతదేశం, జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70వేల భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయించారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించినప్పటి నుండి, గత 3 ఏళ్లలో 2.5 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందించబడ్డాయి. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం, పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించింది. సేవా కార్యక్రమాల సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

## సైబర్ నేరాలపై అవగాహన: ఎస్సై కె.మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతుని పాడులో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం, ఆటో డ్రైవర్లు ప్రయాణికులకు మండల ఎస్సై కె.మాధవరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో గుర్తు తెలయని వ్యక్తులు యాప్ ద్వారా మోసాలు చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారిన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు.

## శిద్దా వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి పెళ్లి రోజు సందర్భంగా దర్శి శ్రీ శిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు శిద్దా అభిమానులు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంను శిద్దా కార్యాలయం ప్రతినిధి మండది సుబ్బారావు, మండాది వాసు, అచ్యుత ప్రకాష్, బొగ్గరపు సుబ్బారావు, శ్రీను, శిద్దా అభిమానులు, ఆశ్రమ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే టిడిపి ధ్యేయం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పేదల అభ్యున్నతి టిడిపి ప్రభుత్వం ధ్యేయమని అందులో భాగంగా పేదల అభివృద్ధికి రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో శనివారం రేషన్ షాప్ వద్ద రేషన్ పంపిణీ చేసే పాత విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిన సందర్భంగా షాపును దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చే బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడంలో విఫలమైందన్నారు. ఆటోలు పెట్టి ఇళ్ల వద్ద సరఫరా చేస్తున్నామని చెబుతూ ఇళ్లల్లో జనాలు లేనప్పుడు తిరిగి, సరఫరా చేసిన పరిస్థితి వైసిపి వారిది అన్నారు. అదే రేషన్ షాప్ వద్ద సరుకులు పంపిణీ చేస్తే తమకు కుదిరిన సమయంలో సరుకులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. వాహనంలో వస్తే పేదలు పనులకు వెళితే అది ఎలా సాధ్యమవుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వానికి కూడా భారం అన్నారు. ఈ రేషన్ పంపిణీ చేసే ఆటోలు అక్రమాలకు నిలయాలుగా మారాయి అన్నారు. నిన్న జరిగిన కడప మహానాడులో కూడా మన నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు మన అధినేతలు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఒక్క పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అంద జేస్తున్న పెన్షన్లు నాడు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు అన్నిటితో సమానమని ఎమ్మెల్యే మాలకొం డయ్య అన్నారు. చీరాల మండలం లోని పాతచీరాల, 26, 27వ వార్డులలో అందజేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం పేదలకు పెద్ద పండగ వంటిద న్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 4వేలు రూపాయల పెన్షన్ అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 31వ తేదీనే పెన్షన్ అందజేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చీరాల నియోజ కవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతు ందని అనేక నిధుల ద్వారా చీరాలని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశాడు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్లు శోభనారెడ్డి, శిరీష, పిక్కి నారాయణ, మాజీ కౌన్సిలర్లు కావూరి ఆగస్టీన్, రామంజనేయులు, నాయకులు విజయ్, శ్రీను, మోహనరావు, తిరుపతి రాయుడు, సచివాల యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శంగా మల్లికార్జునరాజు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావించి పలువురిని ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దిన ఆదర్శవం తులు మల్లికా ర్జునరాజు అని పలు వురు కొనియా డారు. శనివారం మండలంలోని రెడ్డిగారిపల్లె ప్రాథ మిక పాఠశాలలో పనిచేయుచున్న జి.మల్లికార్జునరాజు పదవీవిరమణ అభినందన సన్మానం కార్యక్రమం జరిగినది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లికా ర్జునరాజు ఉపాధ్యాయవృత్తిలో విధులపట్ల అంకితభావంతో పనిచేస్తూ సమయపాలన పాటించి సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అదే విధంగా ఉపాధ్యాయ వృత్తిలో 38సంవత్సరాలు పనిచేసి ఎంతోమందిని ఉన్నతస్థాయిలో రాణిం చేలా కృషిచేశారని అంతేకాకుండా ఎపిటీఎఫ్ యూనియన్ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ఎపిటీఎఫ్ అభివృద్ధికి పాటుపడిన మల్లికార్జునరాజును ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రశాంతజీవితం గడపాలని తెలిపి ప్రముఖులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత జి.మల్లికార్జునరాజు దంపతులు, ఎంఇఓ జె.ప్రసాదరావు, గ్రామపెద్దలు అంబాల చినవెం కటరెడ్డి, జి.శ్రీనివాసు లురాజు,ఏ.చంద్రశేఖర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, తోట శ్రీనివాసులు, జె.యస్.ఆనంద్ బాబు, పి.నాయబ్ రసూల్, పి.మాలకొండయ్య, సిహెచ్. సునీతాదేవి, శివప్రసాదాచారి, ఎలిక శ్రీనివాసులు, రంగనా యకులు, యోగిరాములు, ఖాజా హుస్సేన్, పి.నరసయ్య, రామసుబ్బారావు, ఖాజారంతుల్లా, చెన్నయ్య, జి.పుల్లయ్య, రవీంద్రనాథ్, ప్రసాద్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో రైతులకు ఉపయోగపడే వ్యవసాయంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసా యాన్ని లాభసాటిగా మారేందుకు రైతు సంక్షేమ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నా రని ఆమె తెలిపారు. అలాగే మండలంలో పలు గ్రామాల రైతులకు 18 రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీని వాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, రాచకొండ వెంకట్రావు, పిన్నికి రమేష్ బాబు, ఐ.శ్రీనివాస్ రెడ్డి, గొల్లపూడి వేణుబాబు, సాగర్, ఏవో ప్రసాదరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నా భూమి రీ సర్వే చేసి న్యాయం చేయండి: కావ్య వేడికోలు!

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామం లో సర్వేనం 95-4 లో నా పేరున 32 సెంట్లు మెట్ట భూమి కలదని యడ్ల కావ్య తెలిపింది.శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ గతప్ర భుత్వ హయాంలో భూముల రీ సర్వే చేసి సరిహద్దులు నిర్ధారించి రాళ్లు వేసారన్నా రు.సర్వే జరిగిన కొంతకాలనికి సదరు భూమికి పశ్చిమ సరిహద్దు లోనున్న ఒక రాయిని దుండగుల పీకి వేశారని తెలిపారు . 5మాసముల క్రితము సర్వే చేసిన భూముల విషయమై ఏమైనా సమస్యలున్న యెడల రీసర్వే చేయుట జరుగుతుందని ప్రటించిన మీదట రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందించా మని తెలిపారు.నెలలు గడుస్తున్నా ఇంతవరకు రీ సర్వే జరగలేదని కావ్య తెలిపారు. వేసవి ముగిసి మరల ఖరీఫ్ సీజను వస్తే ఎటు వంటి పనులు చేసేందుకు వీలు కుదరదనితెలిపారు. అధికారులు స్పందించి త్వరిత గతిన తనకు న్యాయం చేయాలని కావ్య ఈ సందర్బగా కోరారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శివరాంపురం గ్రామంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి గ్రామంలో పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ వారికి ఆసరాగా ఉంటుందని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంచడం జరిగిందని ఆమె అన్నారు. మన ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుంది ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేయడం అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడగానే మనసు చలించిపోయిందని ఆమె అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అన్ని విధాల పథకాలను అమలు చేస్తుందని ప్రతి లబ్ధిదారుడికి ప్రతి పథకం చేరే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి మండల పార్టీ అధ్యక్షుడు మారెళ్ళ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, ఓబుల్ రెడ్డి రాచకొండ వెంకటరావు, పిన్నికి రమేష్ బాబు, ఐ.శ్రీనివాస్ రెడ్డి కైపు రామకోటిరెడ్డి, వెంకా రెడ్డి, తిరుపతి స్వామి, లక్ష్మీనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, గొల్లపూడి వేణుబాబు, సాగర్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి వార్షికోత్సవంలో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తర్లుపాడు గ్రామం నందు శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్ర,



తెలంగాణ రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల బండ లాగుడు కార్యక్రమానికి, మార్కాపురం పట్టణం నందు సారిక రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, ఖాన్, సునీల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పంపిణీలో ఎమ్మెల్యే

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనస భ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని శాంతి క్లినిక్ ప్రాంతంలో శనివారం ఎన్టీఆర్ భరోసా



పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారా యణరెడ్డి పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసి యోగక్షేమాలు అడిగి వార్డులోని సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మున్సి పల్ కమిషనర్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## సీసీఆర్సీ కార్డులపై కౌలు రైతులకు అవగాహన




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సిసిఆర్సి కార్డుల గురించి కౌలు రైతులకు అవగాహన తప్పనిసరిగా కల్పించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం లో పంట సాగు హక్కుదారుల పత్రాలపై మండల స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట సాగు చేసే భూ యజమానులకు సమానంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వ అందించే సబ్సిడీ ఫలాలు అన్నదాత సుఖీభవ పంటల భీమా మొదలైన పథకాలు అందించ డమేనని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పెద్ద ఎత్తున రైతుల్లో సిసిఆర్సి కార్డులు ఇస్తున్నట్టు ప్రచారం చేయవలన్నారు. సిసిఆర్సి కార్డుల పొందడానికి దిగువ తెలిపిన ఫోర్ స్టెప్స్‌ను విధంగా ఫాలో అవ్వాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి, రెవిన్యూ అధికారులు విజయ, ప్రసన్న, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ.22,17,367లు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానంలో శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమం కందుకూ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ లెక్కింపులో 18-11-24 నుంచి 3-5-25 వరకు సుమారు 6 నెలల 12 రోజుల కాలయవదిలో అమ్మవారికి భక్తులు హుండీలో నగదు రూపంలో 22 లక్షల 17వేల 365 రూపాయలు కానుకలు వేయడం జరిగిందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, గ్రామస్తులు లెక్కింపు చేయడం జరిగిందని ఆలయ ఈవో బైరాగి చౌదరి తెలిపారు.

## ఘనంగా జార్జి విద్యాసంస్థల వ్యవస్థాపక దినోత్సవం





మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జి విద్యాసంస్థల వ్యవస్థాపకులు పశ్చిమ ప్రకాశానికి విద్యా కుసుమాలు వికసింపచేసిన ఆది గురువులకు సామ్యూల్ జార్జి 93వ జయంతి జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల జార్జ్ గ్రీన్స్ నందు శామ్యూల్ జార్జి సమాధి వద్ద మాజీ మంత్రి, కళాశాల సాంకేతిక సలహాదారు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఘనమైన నివాళులర్పించి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్యూల్ జార్జి ఆశయ సాధనలో భాగంగా ఈ సంవత్సరము జార్జి కళాశాలకు అటానమస్ స్టేటస్, నాక్ ఏ గ్రేడ్ రావడం చాలా సంతోషకరమని, మా మీద ఇంకా చాలా బాధ్యతలు పెరిగాయని దానికి అనుగుణంగా రాబోయే దినాల్లో విద్యార్థులకు మరింత సేవలు చేయడానికి పునరంకితం అవుతున్నామని తెలియజేశారు. అంతేకాకుండా రాబోయే దినాలలో జార్జి కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి తీసుకోవడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు, జార్జి విద్యాసంస్థల సిబ్బంది, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యులు శ్రీనివాసరావు మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా ఆరేపల్లి శ్రీనివాసరావు(42) శనివారం సాయంత్రం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్ ప్రయివేట్ వైద్యసేవలు పొందుతూ ఉండగా ఆరోగ్య పరిస్థితి మెరుగు కాకపోవడంతో శ్రీనివాసరావును ఆయన స్వగ్రామమైన నగరం మండలం తాడివాక వారి పాలెం కు కుటుంబ సభ్యులు తీసుకు వచ్చారు. శనివారం సాయంత్రం మృతి చెందినట్లు భట్టిప్రోలు వైద్య సిబ్బంది తెలియజేసారు. ఈయన అమృతలూరు లో కొంతకాలం పనిచేశారు. గత 4 సంవత్సరాల 9 నెలలుగా భట్టిప్రోలు ప్రభుత్వ వైద్య శాలలో సేవలు అందించారు. శ్రీనివాసరావు మృతి పట్ల సహ వైద్యురాలు డా పద్మజ, సిబ్బంది సంతాపం వ్యక్తం జేశారు.

## మ్యాజిక్‌తో బాలలలో సైన్స్ అభివృద్ధి అవుతుంది: మ్యూజిషియన్ బి.రామన్



దర్శి, మేజర్‌న్యూస్: పిల్లలలో ఉన్న మూడనమ్మకాలకు పారదోలి, మ్యాజిక్ ద్వారా సైన్స్ అభివృద్ధి చేయవచ్చునని ప్రముఖ మ్యూజిషియన్ బి.రామన్ అన్నారు. దరిశి సుం దరయ్య భవనంలో 2వ రోజు జరిగిన బాలోత్సవం శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ శనివారం సమాజంలో మూడనమ్మకాలు, మతం, కులం, వ్యక్తిగత ప్రయోజనాలు పెరిగిపోతున్నాయని దేశభక్తి, ప్రజలంతా కలసి, మెలసి ఉండటం, ఉమ్మడి ప్రయోజనా లు పెంచుకో వలసిన అవసరం ఉందని అప్పుడే దేశం అభివృద్ధి ఆవుతుం దని దాని కోసం రాష్ట్ర వ్యాప్తంగా చిల్డ్రన్స్ క్లబ్ బాలోత్సవాలు నిర్వహించి వినోదం, వికాసం, కలసి మెలసి జీవించడం, విజ్ఞానం పెంపొందిచడం కార్యక్రమా లు చేస్తున్నామని వివరించారు. మండుతున్న కర్పూరం నోట్లో వేసుకోవడం, తాడుతో విన్యాసాలు, గణిత విన్యా సాలు, పాటలు తదితర అంశాలపై నేర్పించడం జరిగింది. బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని అనేక అంశాలపై శిక్షణ తీసుకోవడం జరిగింది. పాటల శిక్షణని ఉప్పు మోహాన రావు ఇచ్చారు. సమన్వయ కర్తలుగా కె.వి.పిచ్చయ్య, ఈమని నాగేశ్వరరావు, చిట్లా ఆదినారాయణ వ్యహరించారు. ఈనెల 1వ తేదీ పాటలకు డ్యాన్స్, మ్యాథ్స్ పన్డ మెంటల్స్, కథలకు శిక్షణ జరుగుతుందని జయప్రదం చేయాలని తెలిపారు.

## అందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్న మోహన్‌రాజు



సూర్యప్రతినిధి బాపట్ల: నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే అందరి మనస్సులో చెరగని ముద్ర వేసుకుం టారని సమాచార పౌర సం బంధాల శాఖ సహాయ సంచాలకులు టి మోహన్ రాజు చెప్పారు. సమా చార శాఖలో 30 సంవత్సరాలు విశిష్ట సేవలందించిన ఏ.వి.సూపర్ వైజర్ గడ్డం కృష్ణారావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం శనివారం స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాల యంలో జరిగింది. ఉద్యోగ విరమణ పొందిన కృష్ణారావుతో పాటు ఆయన సతీమణిని అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు శాలువలు కప్పి పుష్ప మాలలతో ఘనంగా సన్మానించారు. కృష్ణారావును పుష్ప మాలలతో సత్కరించగా, పలువురు నూతన వస్త్రాలు, జ్ఞాపికలను బహుకరించారు. సమాచార పౌర సంబంధాలశాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్ కృష్ణమోహన్, ఏపీఆర్ఓ ఐ.సురేష్, పి ఆర్ ఓ కె.కిరణ్ కుమార్, సీనియర్ సహాయకులు పద్మావతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి సమాచార శాఖ అధికారులు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, పాత్రికేయులు, వివిధ శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా బొద్దికూరపాడు, లక్కవరం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు, లక్కవరం పంచాయితీ సర్పంచులు మందా శ్యాంసన్, నన్నం వరలక్ష్మి వెంకటేశ్వర్లు జిల్లా లో నిర్వహించిన క్షయ ముక్తభారత్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపా ల క్రిష్ణ అవార్డును అందించారు. అవార్డు అందుకున్న ఉప సర్పం చ్ పులి ప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలి పారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతో పాటు ప్రజలకు మేలు చేసే అన్ని కార్య క్ర మాలను విజయవంతం చేయటానికి తమ వంతు చేయూత అందిస్తామని ఈ సందర్భ ంగా సర్పంచులు మందా శ్యాంసన్ నన్నం వరలక్ష్మి వెంకటేశ్వర్లు తెలిపారు.

# సామూహిక ప్రార్థనల కోసం ఈద్గా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలి

## సిబ్బందికి సూచించిన నగర పంచాయతీ కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్:పవిత్రబక్రీద్ పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకొని ఈద్గా, ముస్లిం స్మశాన వాటికను నగర పంచాయతీ కమి షనర్ కే.నారాయణరెడ్డి శనివారం సందర్శించారు. బక్రీద్ పర్వదినం నాటికి సామూహిక ప్రార్ధనల కోసం ఈద్గా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే పట్టణం లోని చిన్న బస్టాండ్ రోడ్డులో జరుగుతున్న డిసిల్టేషన్ పనులు, కల్వర్టు పనులను ఆయన పర్య వేక్షించారు. మార్కాపురం ప్రధాన రహదారి ఇరుప్రక్కల పేరుకుపోయిన చెత్త, ముల్లకంపలను తొలగించే పనులను పరిశీలించారు. పట్టణంలోని పండ్లు, తోపుదు బండ్లు, మటన్, చికెన్ వ్యాపారులు వారి వద్ద మిగిలిన వ్యర్థాలు, కుళ్ళిపోయిన పండ్ల ను పెద్దవాగు బ్రిడ్జి ఇరుప్రక్కల పడవేయడం వలన భరించరాని దుర్గంధం వెదజల్లుతూ ప్రజలకు, పాదచారులకు, వాహన దారులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తుందన్నారు. పెద్ద వాగు బ్రిడ్జి పూర్తిగా చెత్త మరియు వ్యర్థాలతో మూసుకు పోవడం వలన రాబోయే వర్షాకాలం అధిక వర్షం కురిసిన యడల పెద్ద వాగు వెంట్స్ మూసుకు పోవడం తోటి వాగు నీరు రోడ్డు ఎక్కి పారే అవకాశం ఉందన్నారు. ఇప్పటి నుండి వ్యాపార వర్గాలవారు, పండ్ల దుకాణం యజమా నులు, తోపుడు బండ్లువారు, మటన్, చికెన్ వ్యాపారులు వారి వద్ద మిగిలిన వ్యర్థాలు మరియు కుళ్ళిపోయిన పండ్ల ను పెద్దవాగు బ్రిడ్జి ఇరుప్రక్కల పడవేసిన యడల తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు 4వేల కోట్లు నిధులు కేటాయించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ



కనిగిరి, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ నియోజకవర్గం 4వ మహాసభను శనివారం స్థానిక ఒంగోలు బస్టాండ్‌లోని షాదిఖానాలో నిర్వహించారు. పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద నుంచి వైయస్సార్ రోడ్, ఎమ్మెస్సార్ రోడ్ బొడ్డిచావిడి మీదుగా ఒంగోలు బస్టాండ్‌లోని షాదీ ఖానా వరకు సిపిఐ పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. అనంత రం షాది ఖానా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్ర బాబు ఎర్ర జెండాను ఎగరవేశారు. వజ్రాల సుబ్బారావు,గులాం హుస్సేన్, జయంపు పవిత్ర అధ్యక్షతన నిర్వహిం చిన ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలిచి కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింద న్నారు ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేదలను మోసం చేసిందని ఆయన అన్నారు. 2వ తారీఖున పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని ఆర్డీవో ఆఫీస్ వద్ద చేసే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. చంద్ర బాబునాయుడు ప్రభుత్వం పోలవరం, అమరావతి అంటూ కాలం వెళ్ళ బుచ్చుతున్నారు. కానీ పనులు పూర్తి చేయడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి చూపుతామని మాటలకే పరిమితం చేశారే తప్ప ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌కి 4వేల కోట్లు నిధులు వెంటనే కేటాయించి వెలి గొండ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జివి రామారావు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు భారీగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోళ్లపాటి రాజశేఖర్ సేవలు మరువలేనివి: మాజీ ఎమ్మెల్యే పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: రాజశేఖర్ సేవలు మరువలేనివని వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి పలువురు మన్నన్లు పొందారని మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు కొనియాడారు. ఎంపీపీస్ అన్నవరంలో ఎస్‌జిటిగా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేసిన గొల్లపాటి రాజశేఖర్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పొదిలి రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఎ.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్దన్‌రెడ్డి జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ రాజశేఖర్ 34 సంవత్సరాల పాటు వివిధ పాఠశాలల్లో పనిచేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హాజరై మాట్లాడుతూ రాజశేఖర్ ఉద్యోగంలో చేరిన తేదీ నుండి నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేశా రని, పాఠశాల అభివృద్ధి కొరకు, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం లో కృషి చేశారని అన్నారు. మిగతా ఉపాధ్యాయులు రాజశేఖర్‌ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అతిథులుగా హాజరైన గర్ల్స్ హెచ్‌యం ఖాదర్ మస్తాన్ మాట్లాడుతూ రాజశేఖర్ విద్యారంగంలో విశేష సేవలు అందించారని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారని, ఫెడరేషన్‌లో వివిధ బాధ్యతలు సమర్థవంతంగా చేశారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎంపీపీ గొల్లపాటి సుధారాణి, దర్శి మాజీ ఎంపీపీ పూనల సంజీవయ్య, పోతవరం హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, రావులపల్లి గురు ప్రసాద్, పిల్లి రమణారెడ్డి, డి.వెంకట్ రెడ్డి, తూము శ్రీనివాసరావు, మీనిగ శ్రీను, జి.రంగస్వామి, గోగుల కోటేశ్వరరావు, జె.వి.వి కీర్తి, దర్శి మండల బిజెపి నాయకులు శ్రీనివాసరావు, కపురం శ్రీనివాస్ రెడ్డి, గొల్లపాటి చంద్రమోహన్, గోళ్ళపాటి విజయ్ కుమార్, నేరెళ్ల జాన్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గొల్లపాటి రాజశేఖర్ దంపతులను బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :పద్మభూషణ్, నటశేఖర సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతి కార్యక్రమం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఉదయం సూపర్ స్టార్ కృష్ణ కళా పరిషత్ అధ్యక్షులు జాలాది మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొలుత కృష్ణ చిత్రపటానికి పలువురు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవ సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ సంచలనాలకు, సాహసానికి మారుపేరు సూపర్ సార్ కృష్ణ అని చిత్ర రంగంలో సాంకేతిక విప్లవానికి ఆయన నాంది పలికారని, సినీ రంగంలో కొత్తవారిని ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి చేయూతనిస్తూ తను ఉన్నంతకాలం తెలుగు చలనచిత్ర రంగానికి కొండంత అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి సూపర్ స్టార్ కృష్ణ ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా, జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, ప్రముఖ చిత్రకారుడు తిమ్మిరి రవీంద్ర, తిమ్మిరి శిరీష, పెరిక ఇమ్మానుయేలు, కత్తుల వెంకట ఆనందబాబు, డివి సుబ్బారావు మెత్తాల్ల అభిషేక్, కె.సంపూర్ణ డి. సందీప్, పి. పేరయ్య పి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాగుంటను కలసిన మేయర్, కమిషనర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని శనివారం మేయర్ గంగాడ సుజాత, నగర కమిషనర్ వెంకటే శ్వర్లు మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. అనంతరం నగరంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

## 91.35 శాతం పింఛన్లు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో 91.35 శాతం మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసినట్టు ఎంపీడీవో డి.సురేష్ బాబు తెలిపారు. మండలంలో 6643 పెన్షన్లకు గాను 6068 పెన్షన్లను మొదటి రోజు శనివారం సాయంత్రానికి ఈ మేరకు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఒకటో తేదీ ఆదివారం సెలవు తదుపరి రెండో తేదీన చివరి తేదీ సోమవారం మరలా లబ్ధిదారులకు ఈ పెన్షన్లను పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు.

## పింఛన్ల పంపిణీ చేసిన తెలుగుదేశంపార్టీ నాయకులు



పంగులూరు, మేజర్ న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా పెన్షన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు శనివారం ముప్పవరం గ్రామంలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పార్టీ నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్ళి ఫించన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, అద్దంకి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు , గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరిదాస్ మాజీ ఎంపీటీసీ నెంబర్ వలపర్ల భాస్కరరావు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదల కోసం పనిచేసే ప్రభుత్వం టిడిపి

### – మాజీ ఎమ్మెల్యే పాపారావు –



దర్శి, మేజర్‌న్యూస్: పేదల కోసం పనిచేసే ప్రభుత్వం టిడిపిని, పేదలకు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాలు చేపడుతున్నారని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శిలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పాపారావు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ పింఛన్ లను మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పంపిణీ చేశారు. దర్శి పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొని ఒకరోజు ముందుగానే పించాన్ దారులకు ఫించన్ పంపిణీని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, యాదగిరి వాసు, శ్రీనాథ్, టిడిపి నాయకులు పంపిణీ చేశారు.





# రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

నగరంలోని మినీ స్టేడియంలో ఆంధ్ర ప్రదేశ్ 12వ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలను శనివారం ఒంగోలు పార్ల మెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాత ప్రసాద్, బెల్లం సత్యం రంగ సాయి, గడ్డ వెంకటేశ్వర్లు, సౌత్ జోన్ సెక్రెటరీ కోటేశ్వర రావు, ప్రభాకర్, రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

# తగ్గిన దేవాదాయ భూముల కౌలు వేలం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పంగులూరు లోని రెండు దేవాలయాలకు చెందిన భూములకు శనివారం అధికారులు కౌలు వేలం పాట నిర్వహించారు. పంగులూరు లోని భీమలింగేశ్వర స్వామి దేవాలయానికి చెందిన 46 ఎకరాల భూమిని కౌలు వేలం పాట నిర్వహించగా 6,96,000 రూపాయలకు రైతులు పాడుకున్నారు. ఈ భూమిని గతంలో11,21,000 రూపాయలకు పాడుకున్నారని, 4, 25 వేల రూపాయలు తగ్గిందని, పంగులూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి యు.శ్రీనివాసరావు తెలిపారు.వీరేశ్వర స్వామి దేవాలయానికి చెందిన 10 ఎకరాల భూమిని వేలంపాట నిర్వహించగా 1,66,000రూపాయలకు రైతులు పాడుకున్నారని, ఈ భూములకు గతంలో 3,28,000 రూపాయలకు రైతులు పాడుకున్నారని, ఇప్పుడు 1,62,000 తగ్గిందని తెలిపారు. మొత్తం మీద చూసినప్పుడు గతం కంటే ఈసారి కౌలు వేలంలో 5, 87,000 రూపాయలు తగ్గిందని చెప్పారు. గతంలో ఈ భూములను పాడుకున్న రైతులు కౌలు ఎక్కువైందని, పరిస్థితులు బాగా లేవని భూములను వెనక్కు ఇవ్వటంతో అధికారులు రెండుసార్లు కౌలు వేలం పాటను నిర్వహించారు. అప్పుడు కూడా రైతులు ముందుకు రాకపోవడంతో శనివారం మూడోసారి పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అద్దంకి పరిశీలకులు ఎం. వెంకటేశ్వరరావు, మెదరమెట్ల ఈవో జి. వాసు బాబు, రైతులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆర్ఎస్ఆర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ సమ్మర్ క్యాంపు ఒంగోలు డిఆర్ఎంఎం మున్సిపల్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఏప్రిల్ 28వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఉచితంగా సమ్మర్ క్యాంపు నిర్వహించి నట్లు కమిటీ నిర్వాహకులు చిక్కాల కిరణ్ కుమార్ తెలిపారు. ఆటలు పోటీలో విజేతులకు రాష్ట్ర కమ్మ సేవ సమాఖ్య చైర్మన్ మండవ మురళీకృష్ణ బహుమతులు అందజేశారు. ఈరోజు సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి శిబిరాలు విజ్ఞానదాయకమని తెలిపారు. ఈ వేసవికాలంలో విద్యార్థులు టివి,సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా వారిలోని సృజనాత్మకతను బయటకి తీయడానికి సెల్ఫ్ డిఫెన్స్ సైన్స్ ప్రయోగాలు మిచ్చన్ మార్షల్ ఆర్ట్స్ డైనమిక్ ఫిట్నెస్ తో పాటు ఆటలు యోగ నేర్పించడం మహనీయుల జీవితాలను పరిచయం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వడ్డేంపూడి సుజాతరావు, సేవ్ ది అనిమల్ ఫౌండేషన్ ప్రతినిధులు తాడిపత్రి దివ్య, కోసూరి శ్రీదేవి మండవ సుబ్బారావు, గోపి, ఏడుకొండలు, మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లెలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలోని పోలేరమ్మ గ్రామదేవత వార్షిక ఉత్సవాల సందర్భంగా రెండవరోజు శనివారం అమ్మవారికి 101బిందెల శుద్ధిజలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో వివిధ హోమపూజలు నిర్వహించి తదుపరి పూర్ణాహుతి కార్యక్రమం మహానైవేద్యం సమర్పించి పూజలు చేశారు ఈపూజాకార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి దంపతులు, గ్రామపెద్దలు, దేవస్థానం కమిటీ ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా భక్తులకు దేవస్థానం తరపున భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో దేవస్థానం పరిసరాల్లో భక్త జన సందడి నెలకొన్నది.

# ఘనంగా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సభ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్‌డూడి**

**టి.పి.విఠలేశ్వర్ దంపతులను ఘనంగా సత్కారించి జిల్లా ఎస్పీ**





సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ శనివారం పదవి విరమణ గావించినందునా స్థానిక గౌతమ్ గ్రాండ్ లోని ఫంక్షన్ హాల్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి అడిషనల్ ఎస్పీ దంపతులను, అడిషనల్ ఎస్పీతో పాటు శనివారం పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ బి ప్రభాకర్‌రావు దంపతుల ను వారి బంధువులు, కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు సిబ్బంది సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పి అడ్మిన్ అంటే జిల్లా ఎస్పీకి కుడి భుజం లాంటి వాడని తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న ఒక అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి పదవి విరమణ పొంది వెళ్లడం అనేది తీరని లోటు అని అన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే వారికి పని ఒత్తిడి అధికంగా ఉంటుందన్నారు దాని వలన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అయితే వాటన్నిటిని సమర్ధవంతంగా అధికమించి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అనేది సామాన్యమైన విషయం కాదని తెలిపారు. అడిషనల్ ఎస్పీకి ఒక పనిని అప్పగిస్తే దానిని సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం అతనికి ఉందని తెలిపారు. ఇటీవల కృష్ణానది పరివాహక ప్రాంతంలో వరద నీటి ముంపునకు లంక గ్రామాలు గురవుతున్న సందర్భంలో ఆ గ్రామంలోని ప్రజలను సురక్షితమైన ప్రదేశాలకు తరలిస్తూ వస్తున్న క్రమంలో ఒక్కసారిగా వరద నీరు అడిషనల్ ఎస్పి ఉన్న చిలుమూరి లంక గ్రామాన్ని చుట్టుముట్టేయడంతో ఆయన ఆ గ్రామంలోనే ఉండవలసి వచ్చిందన్నారు. ఆయనతోపాటు పదిమంది పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపారు. ఆయన వయసును దృష్టిలో ఉంచుకొని అవసరమైతే ఏరియల్ సేవలను వినియోగించుకుని అడిషనల్ ఎస్పీని బయటకు తీసుకుని వద్దామని భావించి ఆయనకు ఫోన్ చేసి అడగడం జరిగిందన్నారు. నేను క్షేమంగానే ఉన్నాను ఏం పర్వాలేదు ప్రజలకు అండగా ఇక్కడే ఉండి సేవలు అందిస్తానని తెలిపాడన్నారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా తన గురించి ఆలోచించకుండా ప్రజల యొక్క శ్రేయస్సును గురించి ఆలోచించి అధికారి దొరకటం ఎంతో సంతోషం కలిగించే విషయం అన్నారు. ఎంతటి కఠినమైన పరిస్థితుల్లోనైనా సమర్థవంతంగా విధులు నిర్వహించే సత్తా అడిషనల్ ఎస్పీకి ఉందని తెలిపారు. వందకు వంద శాతం పోలీస్ శాఖకు తన విలువైన సేవలను అందించారని కొనియాడారు. నేటి తరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనను ఆదర్శంగా తీసుకుని అంకితభావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ ఎస్పి వారి శేష జీవితం ఆరోగ్యవంతంగా ఆహ్లాదకరంగా గడపాలని ఆకాంక్షించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది అనే సామెత పోలీస్ శాఖలో చాలా బాగా ఉపయోగపడుతుందన్నారు. పోలీసు ఉద్యోగం ప్రతి నిత్యం సవాలులతో కూడుకుని ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులు, అర్ధాంగి సహాయ సహకారాలు ఉన్నప్పుడే మన విధులను సమర్థవంతంగా నిర్వహించ గలుగుతామన్నారు. కుటుంబ సభ్యుల పూర్తి సహకారం వల్లే 40 సంవత్సరాల 3 నెలల సర్వీస్ సమర్థవంతంగా నిర్వహించగలరని తెలిపారు. అనేక సమస్యలు ఒత్తుడులు ఎదురైనప్పటికీ నా విధులను సమర్థవంతంగా నిర్వహించ గలిగానని తెలిపారు. ఉద్యోగం మాత్రమే జీవితం కాదని, జీవితంలో ఉద్యోగం కూడా ఒక భాగమని, కుటుంబానికి కూడా సమ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, అడిషనల్ ఎస్పీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అతనితో ఉన్న అనుబంధాన్ని, అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అడిషనల్ ఎస్పీ తో పాటు ఏఆర్ ఎస్ఐ బుర్రి ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందినారు. ఆయన కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. చీరాల, బాపట్ల, రేపల్లె, సిసిఎస్ డిఎస్పీలు, ట్రైనీ డిఎస్పి, ఏ ఆర్ డి ఎస్ పి, జిల్లాలోని సిఐలు, ఆర్ఐలు, అడిషనల్ ఎస్పీ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.





## సమతా వేదిక వృద్ధాశ్రమంలో అహల్యాభాయ్ జన్మదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: 300 సంవత్సరాల క్రితం ఇండోర్ రాజధానిగా 30సంవత్సరాల పాటు ఏకచక్రాధిపత్యముగా రాజ్యపాలన చేసిన రాజమాత సాధ్వి అహల్య భాయి అని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం తెలిపారు. శనివారం సాయంత్రం అహల్య భాయి త్రిశత జయంతి బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి విజయరావు అధ్యక్షతన ఒంగోలు నగరంలోని స్థానిక సీతరామపురం లోని సమంతా వేదిక వృద్ధాశ్రమంలో ఏర్పాటుచేసిన అహల్య భాయి జయంతి పక్షోత్సవాల ముగింపు, అహల్య భాయి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన రాధా రమణ గుప్తా వారి విగ్రహాన్ని ప్రభుత్వ అనుమతితో అమ్ము ఫౌండేషన్ ద్వారా ఒంగోలు నగరంలో నెలకొల్పటానికి ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అర్పించడం జరిగినదని అమ్ము ఫౌండేషన్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. విజయరావు తెలిపారు.

ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము, జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి, మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు ధనిశెట్టి పావని, మండల అధ్యక్షురాలు దేవరపల్లి శ్రీలక్ష్మి, రాజు, రేవతి ఆశ్రమం నిర్వాహకులు అంకబాబు, సిబ్బంది పాల్గొన్నారు.